ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
ఆదివారం 1 జూన్ 2025

యువతకు ఆర్థిక వికాసం



సిరిసిల్ల సర్దాపూర్‌లో రాజీవ్ యువవికాసం దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

- 1:2 నిష్పత్తిలో ఎంపిక
- జిల్లాలో 36,819 దరఖాస్తులు
- జూన్ 2న లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- అడ్డంకిగా మారిన సిబిల్ స్కోర్

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుపేద, మధ్య తరగతి యువతకు ఉపాధి కల్పించేందుకు రూ. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. యువత నుంచి దరఖాస్తులు అహ్వానించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. రాజీవ్ యువ వికాసంతో ఉపాధిపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు సిబిల్ స్కోర్ అడ్డుగా మారింది. డిప్యూటీ సీఎం రాజీవ్ యువ వికాసానిని సిబిల్ స్కోర్ అవసరం లేదని ప్రకటనలు చేసినా ప్రభుత్వ మార్గదర్శకాలు బ్యాంకర్లకు చేరకపోవడంతో సిబిల్ స్కోర్ చిక్కుముడి అలాగే ఉండిపోయింది. బ్యాంకర్లు ఎటువంటి రుణాలు ఇవ్వాలన్న మొదట సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు బ్యాంక్‌లకు వెళ్లిన తరువాత సిబిల్ స్కోర్ యువతకు నిరాశ మిగిలిస్తుంది. అధార్, సెల్ నెంబర్‌లు జత చేయడంతో రుణాల ప్రక్రియ కొంత అయోమయంగానే మారింది. అర్హులైన వారికి ఆర్థిక వికాసంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందించడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. వచ్చిన దరఖాస్తులను 1:2 నిష్పత్తిలో పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. రాజీవ్ యువ వికాసంలో తొలి విడతగా దరఖాస్తుల స్వీకరణ పరిశీలన పూర్తయిన వాటిలో జూన్ 2 తెలంగాణ అవిర్భావ దినోత్సవం రోజు లబ్ధిదారులకు అందించే విధంగా కసరత్తు మొదలు పెట్టారు.

జిల్లాలో మంజూరైన యూనిట్లు, లబ్ధిదారులు

కార్పొరేషన్	లక్ష్యం	అర్హులు
ఎస్సీ	2734	2668
ఎస్టీ	662	522
బీసీ	3193	3193
ఈబీసీ	817	504
మైనార్టీ	221	221
క్రిస్టియన్ మైనార్టీ	53	13
మొత్తం	7680	7121

జిల్లాలో వచ్చిన దరఖాస్తులు

మండలం	ఎస్సీ	ఎస్టీ	బీసీ	ఈబీసీ	మైనార్టీ	క్రిస్టియన్	మొత్తం
బోయినపల్లి	678	17	1235	21	22	02	1975
చందుర్తి	458	49	1044	50	40	04	1645
ఇల్లంతకుంట	1017	34	2199	149	63	01	3463
గంభీరావుపేట	822	214	1940	94	250	00	3320
కోనరావుపేట	563	169	1770	47	97	05	2751
ముస్తాబాద్	1068	154	1990	136	150	01	3499
రుద్రంగి	108	214	431	23	27	00	803
సిరిసిల్ల మున్సిపల్	514	82	5032	94	374	03	6099
తంగళ్లపల్లి	770	20	2119	129	81	01	3120
వీర్నపల్లి	279	499	433	20	15	05	1251
వేములవాడ రూరల్	434	29	791	14	21	00	1289
వేములవాడ అర్బన్	409	63	786	19	26	05	1308
వేములవాడ మున్సిపల్	585	58	1718	133	245	05	2744
ఎల్లారెడ్డిపేట	860	341	1955	194	195	07	3552
మొత్తం	8865	1943	23243	1123	1606	39	36819

జిల్లాలో 7,680 యూనిట్లు... 7,121 మంది అర్హులు

జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి 36,819 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీ కార్పొరేషన్‌కు 8,865 దరఖాస్తులు, ఎస్టీ కార్పొరేషన్‌కు 1943, బీసీ కార్పొరేషన్‌కు 23,243 మైనార్టీ కార్పొరేషన్‌కు 1,606, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు 39, ఈబీసీ దరఖాస్తులు 1123 దరఖాస్తులు మిగతా 8వ పేజీలో

ఈ నెల 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల కలెక్టరేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జూన్ 3నుంచి 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ఈ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో శనివారం రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ఆర్డీవో, తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, అర్‌ఐలతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ, అప్లికేషన్‌లు తదితర అంశాలపై అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకవచ్చిందని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో జూన్ 3నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులపై రెండు రోజుల ముందుగా అయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలన్నారు. రెవెన్యూ సదస్సులల్లో అప్లికేషన్‌లతో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిం చాలన్నారు. ఈ సదస్సులు నిర్వహించే గ్రామాల్లో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో మందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. అప్లికేషన్ పూ ర్తిగా పక్కా సమాచారంతో నింపాలని అన్నారు. అ వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేయాలని అదేశిం చారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్‌ల వివరాలు ఒక రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారందరికీ రసీదులను ఇవ్వాలన్నారు. ప్రతి మండలంతో రెండు టీంలను ఏర్పాటుచేయాలని ఒక టీంకు తహసీల్దార్, మరొక టీంకు డిప్యూటీ తహసీల్దార్‌ల నేతృత్వం వహించాలని సూచించారు. సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.



అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆలయంలో రైతుల ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డిపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): వర్షాలు సమృద్ధిగా కురిసి పంట లు విరివిగా పండాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో రైతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గణపతి పూజ, అభిషేకం తదితర కార్యక్రమాలను జరిపించారు. పంట కోత దశలో వడగళ్ల వానపడకుండా కాపాడాలని మొ క్కుతూ వేసిన ముడుపును విప్పారు.

రామాలయంలో బీజేపీ నాయకుల పూజలు

గంభీరావుపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ - అపర్ణ వివాహ దినోత్సవ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని అతి ప్రాచీనమైన పురాతన శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోడె రమేష్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పత్తి స్వామి, డాక్టర్ సత్యనారాయణ, చంద్రం యాదవ్, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పెళ్లి రోజు వేడుకలను శనివారం నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అలాగే బీజేపీ జిల్లా కార్యాలయం అవరణలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ అధ్వర్యంలో మొక్కలు నాటారు. మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వేముల వైశాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, ఉపాధ్యక్షురాలు పండుగ మాధవిలతోపాటు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, బూర విష్ణు, నాగుల శ్రీనివాస్, అంకారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతిరెడ్డి

తంగళ్లపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుగుల స్వరూప తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం పాపాయ్యపల్లె, రామన్నపల్లె, బస్వాపూర్, నేరెళ్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండి ప్రజాపాలన అందిస్తున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మాల్లో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీ వో మీర్జా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగెల రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్, మండల మహిళ అధ్యక్షురాలు హారికరెడ్డి పాల్గొన్నారు.

గల్ఫ్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఖండాంతరాల్లోనూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించడం ఎంతో గొప్ప విషయమని వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి, ఖతార్ శనివారం దోహాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ, కులమత బేధాలు లేకుండా అందరినీ ఏకం చేసి ఒకే వేదికపైకి తీసుకొస్తూ సామాజిక సేవలతో ముందుకు సాగుతున్న గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఖతార్ లేబర్ మినిస్ట్రీ రిప్రజెంటేటివ్ ఖాలీ మహమ్మద్ మాట్లాడుతూ తెలంగాణ గల్ఫ్ సమితి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎన్‌ఆర్‌ఐ గల్ఫ్ అధ్యక్షుడు, గల్ఫ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ బోర్డు అడ్వైజరి కమిటీ మెంబర్ గుగ్గిళ్ళ రవి గౌడ్, ఎస్సీబీఎఫ్ అధ్యక్షుడు శానవాజ్, అడ్వైజర్ చైర్మన్ కోడూరి శివప్రసాద్, ఐసిసి అడ్వైజర్ చైర్మన్ బాబు రాజన్న, తెలంగాణ గల్ఫ్ సమితి గౌరవ అధ్యక్షుడు సుందరగిరి శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



ఖతార్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆది శ్రీనివాస్

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు

ఎల్లారెడ్డిపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని ఓ ప్రైవేటు కళాశాలలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం పురస్కారాలను అందజేశారు. విద్యార్థులు పట్టుదల, ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడు దశరథం, మండల అధ్యక్షుడు మల్లేశం, ఎంఈవో కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

కోడెల సంరక్షణపై శ్రద్ధ వహించాలి
- గోశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన అధికారులు

7



వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులు

రాజన్న సేవలో 50 వేల మంది భక్తులు
- కొనసాగుతున్న రద్దీ
- అనుబంధ ఆలయాల్లో పూజలు


8

నేరస్థులకు శిక్షపడేలా కృషిచేయాలి

- పెండింగ్ కేసులు తగ్గించేలా చర్యలు
- విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలి
- నేర సమీక్షలో ఎస్పీ మహేశ్ బి.గీతే

సిరిసిల్ల క్రైం, మే 31(ఆంధ్రజ్యోతి): నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు శిక్ష పడే అవకాశం ఉంటుందని ఎస్పీ మహేశ్ బి. గీతే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సబ్ డివిజనల్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు తరుచూ రివ్యూ చేయాలన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి అధికారులంతా కృషిచేయాలన్నారు. దొంగతనాలు జరగకుండా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తు దర్యాప్తు చేపట్టాలన్నారు. జిల్లాలో తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్‌పై నిఘా కఠినతరం చేయాలన్నారు. నిషేధిత గంజాయి, అక్రమ ఇసుక రవాణా , పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయి సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. గోవుల అక్రమ రవాణా, గోవధ నివారించేందుకు సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి వాహనాన్ని తరుచుగా తనిఖీ చేయాలన్నారు. రానున్న వర్షాకాలం సందర్భంగా అధికారులు, సిబ్బం ది అప్రమత్తంగా ఉండాలన్నారు. జూన్ 14న జాతీయ మెగా లోక్ అదాలత్‌ని ప్రజలు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించి పెండింగ్‌కేసులు పరిష్కారం అయ్యే విధంగా కృషిచేయాలన్నారు. పట్టణాలు, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారిస్తూ అధికారులు సిబ్బంది తరుచూ గ్రామాల్లో సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పరుచుకోవాలన్నారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయి వలన కలిగే అనర్థాలపై , చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఐటికోర్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్ బి.గీతే

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



విత్తనాల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు

ఇల్లంతకుంట, మే 31 (ఆంధ్రజ్యోతి): రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ అధికారులు పేర్కొన్నారు. మండలంలోని పొత్తూరు గ్రామంలో విత్తనాల విక్రయ కేంద్రాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మడం, కృతిమ కొరత సృష్టించడం చేస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు సురేష్‌రెడ్డి, ప్రణీత, ఏఎస్సై ఫసీయొద్దీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కవ్వంపల్లికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

ఇల్లంతకుంట, మే 31 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థికంగా వెనకబడిన మాదిగ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సామాజిక కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి సత్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించాలని కోరారు.

ఆధునిక సాగుతో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రజియాసుల్తానా

ఎల్లారెడ్డిపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక సాగు పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్త రజియాసుల్తానా అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజియాసుల్తానా మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులను వాడితే సాగు ఖర్చు తగ్గిండమే కాకుండా చీడ, పీడల ఉధృతిని నివారించవచ్చని అన్నారు. మోతాదుకు మించి యూరియా వాడకూడదని అన్నారు. పచ్చిరొట్ట, వర్మి కంపోస్టు, పేడ ఎరువులను వినియోగించాలని అన్నారు. వరి, పెసర విత్తనోత్పత్తి మెళ కువలు, విత్తన శుద్ధి, జీవన ఎరువుల వృద్ధి చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాస్, ఏవో రాజశేఖర్, ఎంఈవో కృష్ణహరి, ఏఈవోలు అనూష, శ్రీశైలం, లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ వెంకటరమణ, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ



ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందిస్తున్న ఎంఈవో

ముస్తాబాద్, మే 31,(ఆంధ్రజ్యోతి): ముస్తాబాద్ మండలంలోని అన్ని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 2025-26 సంవత్సరం నూతన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు మండల విద్యాధికారి రాజిరెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు వచ్చే నెల 2న అందిస్తామన్నారు. 6వ తేదీ నుంచి బడిబాట ప్రారంభమవుతుందన్నారు. బడీడు పిల్లలనుప్ర భుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తుమ్మ రాజేందర్, రమాదేవి, శ్రీకాంత్‌రెడ్డి, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్‌శాఖలో సేవలు స్ఫూర్తిదాయకం

- ఎస్పీ మహేశ్ బి.గీతే

సిరిసిల్ల క్రైం, మే 31(ఆంధ్రజోయతి): సుదీర్ఘకాలం పోలీస్‌శాఖలో అందించిన సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాకమని ఎస్పీ మహేశ్ బి. గీతే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, కోనరావుపేట హెడ్‌కానిస్టేబుల్ రాజమౌళిలకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42సంవత్సరాలు విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందారన్నారు. ప్రతి ఉద్యోగికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుందన్నారు. పదవీ విరమణ తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించేందుకు కృషిచేస్తామన్నారు. కుటుంబ సభ్యులతో తమ శేషజీవితాన్ని గడపాలని, సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఎలాంటి అవసరం ఉన్నా పోలీస్‌శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీరెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారి.. తల్లిదండ్రులకు అప్పగింత

కోల్‌సిటీ, మే 31 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఓకుటుంబం ఐదుసంవత్సరాల పాపతో షాపింగ్‌కు వచ్చారు. పాప ఆడుకుంటూ బయటకు వెళ్లి లక్ష్మీనగర్ నుంచి గాంధీచౌక్ వెళ్లింది. ఆమెకు దారి తెలియపోవడంతో గుర్తించిన స్థానికులు బ్లూకోల్ట్స్‌కు సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సిబ్బంది పాపతల్లిదండ్రుల గురించి వాకబు చేశారు. తల్లిదండ్రుల వివరాలను గుర్తించేందుకు సోషల్‌మీడియాలో ప్రచా రం చేయించారు. పాప బ్లూకోల్ట్స్‌వద్ద ఉన్న సమాచారం తెలుసుకొని ఆమెతల్లిదండ్రులు పోలీసులను సంప్రదించారు. తప్పిపోయిన చిన్నారిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్‌లను సీఐ ఇంద్రసేనారెడ్డి అభినందించారు.

4న వాహనాల వేలం

పెద్దపల్లిటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : వివిధ కేసులలో పట్టుబడిన 10 వాహనాలకు ఈనెల4న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్‌స్టేషన్ బండారికుంటలో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్‌పెక్టర్ కె నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంవేసే వాహనాలలో టీవీఎస్ స్టార్ సిటీ, టాటా సుమో, టీవీఎస్ ఎక్సెల్, హీరో గ్లామర్, హోండా యాక్టివా, హోండా షైన్ వాహనాలు కండీషన్‌లో ఉన్నాయన్నారు. మరోనాలుగు ద్విచక్రవాహనాలు స్క్రాప్ కండిషన్‌లో ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు ఈనెల 4న ఉదయం 10 గంటల లోగా ధరావతు డబ్బులు డిపాజిట్‌చేసి రసీదు తీసుకోవాలని, ఉదయం 11గంటలకు వేలం జరుగుతుందని తెలిపారు. వివరాలకు కార్యాలయ పని వేళలో ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ధ్రువపత్రాలు పొందే సమయమిదే..

- పై చదువులకు సర్టిఫికెట్లే కీలకం
- ముందస్తుగా పొందితే మేలు



వెల్గటూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆపై చదువుల కోసం కుల, ఆదాయ, స్థానిక ధ్రువపత్రాలు చాలా కీలకం. వీటిని ఎలా పొందాలో విద్యార్థులు అవగాహన పెంచుకోవడం అవసరం. సకాలంలో ధ్రువపత్రాలు పొందలేకపోతే సంబంధిత కళాశాలల్లో సీటు కోల్పోయే ప్రమాదం ఉంది. జూన్‌లో విద్యా సంవత్సరం మొదలవుతుంది. అందరూ ఒకేసారి దరఖాస్తు చేస్తే వ్యయ ప్రయాసలు, సర్వర్ సమస్యలు ఎదురవుతాయి. చివర్లో హడావుడి పడితే ఒత్తిడికి గురికావాల్సి ఉంటుంది. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు పాలిటెక్నిక్, ఇంటర్, ఐటీఐ వంటి కోర్సుల్లో ప్రవేశాలు పొందుతారు. ఇంటర్ పూర్తి చేసిన వారు బీటెక్, మెడిసిన్, బీఫార్మసీ, ఇతర డిగ్రీ కోర్సుల్లో చేరుతుంటారు. ఇప్పటి నుంచే దరఖాస్తు చేసుకుంటే మేలు అని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

● అవసరమైన ధ్రువపత్రాలు..

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఒకటి నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ, నివాస ధ్రువపత్రాలతో పాటు చదువులపరంగా గ్యాప్ ఉంటే దానికి సంబంధించి తహసీల్దార్ జారీ చేసిన పత్రం కావాలి. ఆదాయ ధ్రువపత్రాన్ని ఏడాదికి ఒకసారి తీసుకోవాలి. స్థానికత కోసం సంబంధిత బోనఫైడ్లు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలి. ఈబీసీ (ఆర్థికంగా వెనుకబడిన వర్గం)కి చెందిన ధ్రువపత్రం కోసం ఆధార్, రేషన్‌కార్డుతో పాటు అఫిడవిట్ జత చేయాల్సి ఉంటుంది. ఫార్మసీ, ఎప్‌సెట్, నీట్‌తో పాటు వివిధ రకాల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఎంట్రన్స్ టెస్ట్ హాల్ టికెట్, అలాట్‌మెంట్ లెటర్, ర్యాంక్ కార్డు, ఒకటి నుంచి ఇంటర్, డిగ్రీ వరకు స్టడీ సర్టిఫికెట్లు, మెమోలు, టీసీ, కుల, ఆదాయ, నివాస ధ్రువ పత్రాలు, ఆధార్ కార్డు, ఫోటోలు అవసరం అవుతాయి. కొన్ని సందర్భాలలో నాన్ క్రిమిలేయర్ సర్టిఫికేట్ కూడా అవసరం పడుతుంది. సమయానికి కులం, ఆదాయం సర్టిఫికెట్లు సమర్పించకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్ కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

ధ్రువీకరణ పత్రం	పొందే సమయం	రుసుము
కులం, జననం	30 రోజులు	రూ.45
ఆదాయం	7 రోజులు	రూ.45
నివాసం	7 రోజులు	రూ.45
ఓబీసీ	30 రోజులు	రూ.45
ఈబీసీ	7 రోజులు	రూ.45
స్థానికత	30 రోజులు	రూ.45
ఫ్యామిలీ మెంబర్	30 రోజులు	రూ.45

● ధ్రువపత్రాలు ఎలా పొందాలి..?

కులం, ఆదాయం, నివాసం ధ్రువపత్రాల కోసం సంబంధిత దరఖాస్తు ఫారాలు నింపి ఆధార్, రేషన్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు మీ సేవా కేంద్రంలో సమర్పించాలి. గ్యాప్ సర్టిఫికెట్ కోసం అఫిడవిట్, పోలీస్ క్లియరెన్స్, స్టడీ సర్టిఫికెట్లు జత చేయాలి. ఒక్కో దానికి రూ.45 మీ సేవలో చెల్లించాలి. ఆర్ఐ, నాయబ్ తహసీల్దార్ పరిశీలించి ఆన్‌లైన్‌లో తహసీల్దార్ లాగిన్‌కు చేరవేస్తారు. తహసీల్దార్ పరిశీలించి డిజిటల్ సంతకం చేస్తారు. అనంతరం విద్యార్థి సెల్‌నంబరుకు మెసేజ్ రాగానే మీ సేవకు వెళ్లి ధ్రువపత్రాలు తీసుకోవాలి.

ముందుగా దరఖాస్తు చేసుకుంటే మేలు

-శేఖర్, తహసీల్దార్, వెల్గటూర్



విద్యార్థులు ఉన్నత చదువులకు కావలసిన ధ్రువీకరణ పత్రాలను ముందుగానే దరఖాస్తు చేసుకుంటే మంచిది. నిర్ణీత వ్యవధిలోనే ధ్రువపత్రాలు అందజేస్తున్నాం. అప్పుడప్పుడు సర్వర్ సమస్యలు వస్తే ఆలస్యం అవుతుంది. పత్రాలు అవసరం ఉన్నప్పుడే హడావుడి పడితే ఒత్తిడికి గురికావాల్సి ఉంటుంది. దళారులను ఆశ్రయించి డబ్బులు వృథా చేసుకోకుండా మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

చెరువులో స్నానానికి వెళ్లి ఒకరి మృతి



మహేష్(ఫైల్)

తిమ్మాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ మండలకేంద్రంలోని ఊరచెరువులో ప్రమాదవశాత్తు పడి ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్థులుతెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్‌జిల్లా, పూటూర్ మండలం దంతెనపల్లి గ్రామానికిచెందిన గోనె మహేష్ (35)కు తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన తమ్మ మౌనికకు వివాహం జరిగింది. ఇటీవల అత్తగారింటికి వచ్చిన మహేష్ శనివారం గ్రామశివారులోని ఊర చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. స్థానికులు చెరువులో ఓ మృతదేహం తేలుతూ కనిపించడంతో ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై వివేక్ గ్రామస్థుల సహకారంతో చెరువలో నుంచి మృతదేహన్ని బయటకు తీయించారు. మృతుడు గోనె మహేష్‌గా గుర్తించారు. పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆటో బోల్తాపడి ఒకరు మృతి

జగిత్యాలరూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలరూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామశివారులో ఆటో బోల్తాపడి బుగ్గారం మండలం వెల్గొండకు చెందిన గంధం రాజన్న(42) అనే ఆటోడ్రైవర్ మృతిచెందినట్లు జగిత్యాలరూరల్ ఎస్ఐ సధాకర్ తెలిపారు. రాజన్న జగిత్యాలలో కూరగాయలు అమ్మేందుకు శనివారం తెల్లవారుజామున తన ఆటోలో వెళ్తుండగా నిద్రమత్తులో నడపడంతో అదుపుతప్పి బోర్లాపడింది. బలమైన గాయంకావడంతో రాజన్న ప్రమాదస్థలిలోనే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ సధాకర్ తెలిపారు.

భవనం పై నుంచి పడి మేస్త్రీ మృతి

జగిత్యాల క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలలో భవన నిర్మాణ పనులు చేస్తుండగా శనివారం ప్రమాదవశాత్తు కాలు జారి రెండో అంతస్తు నుంచి కింద పడి నస్కూరి సత్యనారాయణ(39) అనే మేస్త్రీ మృతిచెందాడు. పట్టణంలోని తులసీనగర్‌కు చెందిన సత్యనారాయణ నూతనంగా నిర్మిస్తున్న రెండో అంతస్థులో సిమెంట్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో పొట్టభాగంలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు పేర్కొన్నారు.

ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

మానకొండూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన కుక్క రమేశ్(40) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు సీఐ సంజీవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్కలకు చెందిన రమేశ్ కొంతకాలంగా మద్యానికి బానిసై పని పాటలేకుండా తిరుగుతున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం రాత్రి పడుకున్న రమేశ్ శనివారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు లేచి చూసే సరికి ఇంటిలోని దూలానికి ఉరివేసుకొని మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన తీరును పరిశీలించారు. భార్య లత ఫిర్యాదు మేరకు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గుర్తుతెలియని రైలు కిందపడి ఒకరి బలవన్మరణం



సత్యనారాయణ(ఫైల్)

అంతర్గాం, మే 31 (ఆంధ్రజ్యోతి): రామగుండం పట్టణం పాముల పేటకు చెందిన గన్నా సత్యనారాయణ(46) పెద్దంపేట రైల్వేస్టేషన్ పరిధిలో గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘ టన శనివారం చోటుచేసుకుంది. రామగుండం రైల్వే జీఆర్‌పీ ఇన్‌చార్జి తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం సత్యనారాయణ గతంలో బీథర్మల్‌లో కాంట్రాక్ట్‌కార్మికుడిగా పనిచేశాడు. ప్రస్తుతం వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కృంగిపోయాడు. ఈక్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని రైల్వే జీఆర్‌పీ పోలీసులు సందర్శించి శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గోదావరిఖని ప్రభుత్వఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. సత్యనారాయణకు భార్య స్వరూప, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సత్యనారాయణ భార్య ఫిర్యాదుమేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెద్దపల్లిరూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లికిచెందిన కనుకుంట్ల శ్రీనివాస్ (18) చికిత్సపొందుతూ మృతిచెందాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలప్రకారం శ్రీనివాస్ ఇంటర్మీడియట్‌లో ఫెయిల్‌కాగా అప్పటినుంచి ఖాళీగా ఉంటున్నాడు. తల్లి గీత ఖాళీగా తిరగవద్దని సూచించగా మనస్తాపానికి గురై ఏప్రిల్28న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు పెద్దపల్లి అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం వరంగల్ తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుడితల్లి గీతఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తుచేస్తున్నట్లు బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు.

క్రికెట్ లీగ్ పోటీల్లో పెద్దపల్లి, కరీంనగర్ రూరల్ విజయం

కరీంనగర్ స్పోర్ట్స్, మే 31 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో కరీంనగర్‌జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న రెండురోజుల ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలు కొనసాగుతున్నాయి. శనివారం ముగిసిన లీగ్‌పోటీల్లో పెద్దపల్లి, కరీంనగర్ జట్లు విజయం సాధించాయి. కరీంనగర్ టౌన్, జగిత్యాలజట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని సెయింట్ అల్ఫోన్స్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మొదటి మ్యాచ్ హుజూరాబాద్, పెద్దపల్లిజట్ల మధ్య జరిగింది. పెద్దపల్లి జట్టు ఇన్నింగ్స్ 81 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండో మ్యాచ్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించగా ఈ మ్యాచ్‌లో కరీంనగర్ టౌన్, జగిత్యాల జట్లు తలపడ్డాయి. జగిత్యాల జట్టును కరీంనగర్ జట్టు ఆలౌట్ చేయకపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. వేములవాడలో నిర్వహించిన మూడో మ్యాచ్‌లో సిరిసిల్ల, కరీంనగర్ రూరల్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో కరీంనగర్ రూరల్ జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కరీంనగర్‌టౌన్ జట్టుకు చెందిన అక్షం 132 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడం విశేషం. జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆగమరావు, మురళీధర్‌రావు, ఉపాధ్యక్షులు మహేందర్‌గౌడ్,మనోహర్‌రావుమ్యాచ్‌లను పర్యవేక్షిస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లందకుంట, మే 31 (ఆంధ్రజ్యోతి): ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ట్రైనీఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామం నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండానే అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. కేసు నమోదు చేసినట్లు ట్రైనీ ఎస్ఐ పేర్కొన్నారు.

నేలకూలిన భారీ వృక్షం.. రెండు వాహనాలు ధ్వంసం



భారీ వృక్షం నేలకూలడంతో దెబ్బతిన్న వాహనాలు

ధర్మారం, మే 31 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న పురాతన చింతచెట్టు శనివారం నేలకూలింది. ఈ సంఘటనలో రెండు జీపులు ధ్వంసమయ్యాయి. ధర్మారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి పెద్దపల్లికి కొందరు డ్రైవర్లు 30సంవత్సరాలుగా జీపులు నడు పుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో భాగంగా ఎప్పటిలాగే శనివారం ఉదయం రెడపాక లక్ష్మణ్, మదాసు తిరుపతిలు చెట్టు కింద అడ్డాపై జీపులు నిలిపి సమీపంలో మాట్లాడుకుంటున్నారు. ఇంతలో గాలి, వాన ఏమీ లేకుండానే ఒక్కసారిగా భారీ వృక్షం కూలి రెండు జీపులపై పడింది. దీంతో జీపులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ధర్మారం మండల జీప్‌యూనియన్ అధ్యక్షుడు కాడే సూర్య నారాయణ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి చెట్టును తీయించారు. జీపు నడుపుకుంటేనే పూట గడుస్తుందని, వాహనాలు పూర్తిగా దెబ్బతినడంతో 2లక్షల రూపాయల నష్టం జరిగిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

అటవీ భూమిని కబ్జా చేసిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్

బీర్‌పూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): అటవీ భూమిని కబ్జా చేసి అటవీ ప్రాంతంలోని జంతువుల కోసం ఏర్పాటు చేసిన నీటి గుంతను ధ్వంసం చేసిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ధర్మపురి రేంజ్ అధికారి శ్రీనాథ్ శనివారం తెలిపారు. బీర్‌పూర్ మండలంలోని రంగసాగర్ గ్రామానికి చెందిన బోడ సాగర్ అనే వ్యక్తి రంగసాగర్ శివారు అటవీ ప్రాంతంలో గల భూమిని కబ్జా చేసి నీటి గుంతను ధ్వంసం చేశాడన్నారు.

సాగర్‌పై అటవీశాఖ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి జగిత్యాల కోర్టుకు అప్పగించగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎఫ్ఆర్‌వో తెలిపారు.

ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● హుజూరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్

ఇల్లందకుంట, మే 31 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుజూరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పీబీ కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రాచపల్లి గ్రామంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అదే విధంగా జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను నిషేధించాలన్నారు.

పొగాకు, గుట్కా, అంబర్, పాన్‌మసాలను వాడవద్దని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్, వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాస్, కోశాధికారి భానుకిరణ్, తిరుపతి, రవితేజ, ట్రైనీ ఎస్ఐ దిలీప్‌కుమార్, పంచాయతీ సెక్రెటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట మండలం రాచపల్లిలో మాట్లాడుతున్న జడ్జి కిరణ్‌కుమార్

ఐదుగురి బైండోవర్

కరీంనగర్ క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణా చేస్తూ గతంలో పోలీసులకు పట్టుడి, కేసులు నమోదైన ఐదుగురిని శనివారం స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. లక్ష రూపాయల సొంత పూచీకత్తుపై వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

● ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

● రూ.10,500 జరిమానా

కోరుట్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని కిరాణ దుకాణాలు, రెస్టా రెంట్లు, టిఫిన్ సెంటర్లలో శనివారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి నిలువ ఉన్న ప్లాస్టిక్‌కవర్లను స్వాధీనం చేసుకున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించి నిల్వఉన్న తిను బండారాలను స్వాధీనం చేసుకున్నారు. పలు దుకాణాలు, రెస్టారెంట్ల యజమానులకు రూ.10,500 జరిమానాలు విధించి నట్లు అధికారులు తెలిపారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్‌ప్లాస్టిక్‌ను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టితవ్వకాల ప్రదేశాన్ని పరిశీలించిన తహసీల్దార్

తిమ్మాపూర్, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలంపల్లి శివారులో 69సర్వేనంబరులో కర్రలగుట్ట వద్ద మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని శనివారం అధికారులు పరిశీలించారు. శుక్రవారం గ్రామ స్థులు మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పట్టుకొని అధికారులకు అప్పగిం చడం తెలిసిందే. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో శనివారం కథనం ప్రచురితం రావడంతో జిల్లా ఉన్నతాధికారులు మండల అధికారులను నివేదిక కోరారు. దీంతో తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పోలంపల్లి గ్రామశివారులోని మట్టి, బండరాళ్ల తవ్వకాలు జరుపుతున్న కర్రల గుట్టను పరిశీలించారు. మల్లాపూర్ గ్రామశివారులోని 104సర్వే నెంబరు నుంచి జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం బండరాళ్ల తవ్వకాలకు అనుమతి తీసుకున్నారు. కానీ అక్కడ తవ్వకాలు జరపకుండా పోలంపల్లిలోని 69సర్వే నంబర్‌లో మట్టి, బండరాళ్ల తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అనుమతి ఒక చోట తవ్వకాలు మరోచోట జరిపినట్లు గుర్తించామని తహసీల్దార్ తెలిపారు. పూర్తినివేదికను ఉన్నతధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. పట్టుకున్నటిప్పర్లు తమ ఆధీనంలోనే ఉన్నాయని తెలిపారు.

ప్రతి పనికి లంచమే..

- అవినీతి ఉద్యోగులపై ఏసీబీ కొరడా
- మొన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్... నేడు సర్వేయర్



సిరిసిల్ల క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిపనికి లంచం తప్పనిసరైంది. లంచం ఇవ్వందే ఫైలు కదలడంలేదు. ప్రతి పనికి ఎంతో కొంత ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22 రోజుల్లో ఇద్దరు అధికారులు ఏసీబీకి చిక్కారు. జిల్లాలో ప్రతి ఏటా పలువురు అధికారులు ఏసీబీ వలలో చిక్కి కటకటాల పాలవుతున్నారు. అయినప్పటికీ లంచం డిమాండ్ చేయడం తగ్గడంలేదు.

● బిల్లు పాస్ చేయడానికి..

రాజన్న సిరిసిల్ల జిల్లా నీటి పారుదలశాఖ ఏడో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎర్రంరెడ్డి అమరేందర్‌రెడ్డి మే 9న ఓ కాంట్రాక్టర్ వద్ద బిల్ పాస్ చేయడానికి లంచం తీసుకుంటూ కరీంనగర్‌లో ఏసీ బీ వలకు చిక్కాడు. ముస్తాబాద్ మండలంలోని ఆవు నూరు, అగ్రహారం మధ్యలో ఎనిమిది కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాం బిల్లుల విడుదలకు హన్మకొండకు చెందిన నూరం రవీందర్ అనే కాంట్రాక్టర్‌ను లక్ష రూపాయలు డిమాండ్ చేయగా 75 వేలకు ఒప్పందం కుదిరింది. ఈ మేరకు కరీంనగర్‌లోని విద్యారణ్యపురి కాలనీలో నివా సం ఉంటున్న ఈఈ అమరేందర్‌రెడ్డి తన ఇంట్లో కాంట్రాక్టర్ రవీందర్ వద్ద 60 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి పట్టుకున్నారు. చెక్‌డ్యాంను రెండేళ్ల క్రితమే పూర్తిచేసినప్పటికీ బిల్లుల మంజూరులో నీటిపారుదలశాఖ అధికారులు అలసత్వం ప్రదర్శించారు. చివరికి 60 వేల లంచం తీసుకుంటూ ఈఈ అమరేందర్‌రెడ్డి ఏసీబీ అధికారులకు చిక్కి కటకటాలపాలయ్యాడు.

● అధికారుల ఆస్తులపై ఏసీబీ నజర్

జిల్లాలో 22రోజుల్లో ఇద్దరు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడంతో వారి ఆస్తులపై ఏసీబీ నజర్ పెట్టింది. ఈ మేరకు ఈఈ అమరేందర్‌రెడ్డి ఆస్తులపై విచారణ చేపట్టింది. సర్వేయర్ నాగరాజు ఆస్తులపై ఏసీబీ విచారణ చేపట్టి అంచనాలు వేస్తోంది. ఆదాయానికి మించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయనే కోణంలో ఏసీబీ దర్యాప్తు చేస్తుంది. అయిదేళ్లలో జిల్లాలో పనిచేసిన పంచాయతీరాజ్ శాఖ డీఈఈ మత్స్యశాఖ జూనియర్ అసిస్టెంట్, మునిసిపల్ కమిషనర్, ఫారెస్ట్ రేంజ్ అధికారిని, ఓ సర్వేయర్, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఏసీబీ అధికారుల చేతికి చిక్కి కటకటాలపాలయ్యారు.

● భూమి కొలత ధ్రువీకరణ కోసం రూ. లక్ష డిమాండ్

జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కాపురం మల్లేషం అనే రైతు తన భూమి కొలతలకు ఎల్లారెడ్డిపేట రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే సర్వేయర్ నాగరాజును ఆశ్రయించాడు. వ్యవసాయ భూమి కొలతలు చేసి పంచనామా ధ్రువీకరణ పత్రం ఇవ్వడానికి సర్వేయర్ నాగరాజు మల్లేశంను లక్ష రూపాయల లంచం డిమాడ్ చేశాడు. దీంతో మల్లేషం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు శనివారం నాగరాజుకు రూ. 15 వేల లంచం ఇస్తుండగా అక్కడే నిఘా వేసిన ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

● ఉద్యోగ విరమణ రోజు.. లంచగొండి భరతం పట్టి



నిందితుడు నాగరాజు

ఎల్లారెడ్డిపేట: కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఉద్యోగ విరమణ శనివారం ఉన్నా.. ఆయన లంచగొండి అధికారి భరతం పట్టారు. ఆరు గుంటల స్థలానికి కొలతలు వేసి ధ్రువీకరణ పత్రం అందించేందుకు మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు జక్కపురం మల్లేశం వద్ద సర్వేయర్ నాగరాజు రూ.లక్ష డిమాండ్ చేశాడని బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దాంతో డీఎస్పీ రమణమూర్తి ఉద్యోగ విరమణ ఉన్నా రంగంలోకి దిగి పట్టుకున్నారు.

పదేళ్లలో సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు

- మేం వచ్చాక 17,169కోట్ల కేటాయింపు
- గిరిజనుల హక్కులు కాపాడేలా నల్లమల్ల డిక్లరేషన్ ఇచ్చాం: భట్టి విక్రమార్క
- గిరిజనుల హక్కులను రక్షించాలి: మీనాక్షి

కొత్తగూడెం, మే 31 (ఆంధ్రజ్యోతి): గత పదేళ్లలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్ సర్కారు గిరిజనుల కోసం సబ్‌ప్లాన్ నిధులను ఏ మాత్రం ఖర్చు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.17,169కోట్లను కేటాయించామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసానిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆదివాసీ కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గిరిజనుల అవసరాలేంటో తెలుసుకునేందుకు ఆ వర్గాలకు చెందిన నాయకులను ఒకచోట చేర్చి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర జల గిరిజన వికాస పథకం తీసుకొచ్చిందని వెల్లడించారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నల్లమల్ల డిక్లరేషన్ తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నాటరాజన్ మాట్లాడుతూ.. గిరిజనుల చట్టాలను, హక్కులను పరిరక్షించి వారిని అన్నిరంగాల్లో ముందు వరుసలో నిలపాలన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ పరిరక్షించినప్పుడే వారు అభివృద్ధిలో ముందుకు వెళ్తారని, దీనికోసం కాంగ్రెస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. పోడు భూముల్లో సాగు చేసుకుని జీవనం సాగించేందుకు అడవి బిడ్డలకు ఆర్థికంగా చేయూతనందించాలనిసూచించారు. పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల అభివృద్ధి, వారి సంక్షేమం


పాల్వంచలో ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కోసం రూ.కోట్లాది నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాడు ఇందిరాగాంధీ నుంచి ఇప్పటి సోనియాగాంధీ వరకు గిరిజనుల అభివృద్ధికోసం,వారిని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

ప్రభుత్వ పనితీరుపై మీనాక్షి ఆరా

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలతో మీనాక్షి నటరాజన్ శనివారం పాల్వంచలోని జెన్కో అతిథిగృహంలో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ ఒక్కో ఎమ్మెల్యేతో వేర్వేరుగా మాట్లాడి.. వారి నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయా ఎమ్మెల్యేలు ప్రభుత్వ పని తీరు బాగానే ఉందని, రుణమాఫీ, రైతు బంధు పథకం అందరికీ అందలేదన్న వ్యతిరేకత కొంత ఉందని ఆమె వివరించినట్లు తెలిసింది.

కొందరు బీజేపీ సీనియర్లతో కేసీఆర్‌కు సంబంధాలు



- ఆ కారణంగానే పార్టీ అధ్యక్ష పదవి నుంచి బండిని తప్పించారు
- గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పిన వారే బీజేపీ అభ్యర్థులు: మహేశ్ గౌడ్

కొత్తగూడెం, మే 31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని, కొందరు బీజేపీ సీనియర్ నాయకులతో కేసీఆర్‌కు సంబంధాలున్నాయని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ సంబంధాల కారణంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను తొలగించారన్నారు. రేపో.. మాపో.. బీజేపీలో బీఆర్‌ఎస్ విలీనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసాని గురుకుల పాఠశాల ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మహేశ్ గౌడ్ మాట్లాడారు. 'బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పినట్టే గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పినట్టుగానే బీజేపీ తమ అభ్యర్థులను నిలబెట్టింది. బీజేపీకి తెలంగాణలో పునాదులు లేవు.. ఆ పార్టీ ఇక్కడ అధికారంలోకి రావడం కలే.. రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పార్టీ బలోపేతమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వల్ల.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా కాంగ్రెస్ 90 సీట్లు గెలుచుకుంటుంది' అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్.. ఒక్కటేనని బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని కొట్టిపారేశారు. బండి సంజయ్ మాటలను ప్రజలు నమ్మడం లేదని, ఆయన ఇంకా యువ మోర్చా నాయకుడిలా మాట్లాడటం సరికాదన్నారు.

అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధే లక్ష్యం: కేటీఆర్

హైదరాబాద్, మే 31(ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతమని, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్‌లోని వార్విక్ యూనివర్సిటీలో ప్రాగ్మటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (పీడీఎస్‌ఎల్) నాలెడ్జ్ సెంటర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దిగ్గజ కార్పొరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలందించడం గర్వకారణం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దొరకాలని, అందుకోసం సర్వశక్తులు ఉపయోగిస్తామని చెప్పారు.

కేసీఆర్‌కు నోటీసులంటే.. తెలంగాణకు ఇచ్చినట్లే

ఆయనపై ఈగ వాలినా ఊరుకోం.. కాళేశ్వరం కమిషన్ నోటీసులకు వ్యతిరేకంగా 4న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

- జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ జాతిపిత అని, ఆయనకు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకు నోటీసులిచ్చినట్లేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్‌పై ఈగ వాలినా తాము ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్‌కు బీఆర్‌ఎస్ పార్టీ ఒక కన్ను అయితే.. తెలంగాణ జాగృతి మరో కన్ను అని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 4న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు. శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసం సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన అనంతరం బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరి జలాల్లో 200 టీఎంసీల హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని తెలిపారు. "కాళేశ్వరం ద్వారా ఏటా 20 లక్షల ఎకరాలకు నీళ్లు అందించినందుకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా? కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను చేసిందుకు నోటీసులు ఇచ్చారా ? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టినందుకు ఇచ్చారా? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు ఇచ్చారా? అది కాళేశ్వరం కమిషనా? లేక కాంగ్రెస్ కమిషనా?"అని కవిత ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం పట్ల ప్రతి తెలంగాణ బిడ్డ బాధపడుతున్నారని అన్నారు.

నీళ్లు తరలించుకుపోతుంటే మాట్లాడరేం?

ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ నీళ్లను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడని పరిస్థితి ఏర్పడిందని


జాగృతి కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు చేస్తున్న కవిత

కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అంత బలహీనంగా ఎందుకున్నారని, పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టేలా ప్రతిపాదించారని, కానీ.. ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్చంపల్లి నుంచి చేపడతామని చెప్పిందని అన్నారు. కానీ, ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. జూన్ 2 నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కనీసం జై తెలంగాణ అనకపోవడం మన ఖర్మ అని, తెలంగాణ గ్రహచారం బాగాలేక రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారని కవిత వ్యాఖ్యానించారు. జై తెలంగాణ అనని వారికి, అమరవీరులకు నివాళులుర్పించని వారికి సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ జై తెలంగాణ అనాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పిడికిలెత్తి బయటికి వస్తేనే తెలంగాణ వచ్చిందని, దానివల్లే ఇవాళ అధికారంలో ఉన్నామన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆ విషయాన్ని మరిచిపోయి కేసీఆర్‌కు నోటీసులివ్వడం దారుణమన్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రారంభిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం పేరు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఎటువంటి సంబంధంలేని రాజీవ్‌గాంధీ పేరు పెట్టడం సరికాదన్నారు. అమరులు శ్రీకాంతచారి, యాదిరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టాలని సూచించారు. రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ఆమోదించిన బీసీ బిల్లులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా తాత్సారం చేస్తోందని కవత మండిపడ్డారు. ఇటీవల ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సమయంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడారు తప్ప.. బీసీ బిల్లు మీద మాట్లాడలేదని ఆరోపించారు. బీసీ బిల్లును డీప్ ఫ్రిడ్జ్‌లో పెట్టే ప్రయత్నం చేస్తే బీజేపీకి సెగ తాకేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి పోరాటం చేస్తుందని అన్నారు.

జాగృతి కమిటీల ఏర్పాటు..

మైనారిటీల హక్కుల కోసం కూడా జాగృతి పోరాటం చేస్తుందని కవిత ప్రకటించారు. జాగృతిలో మైనారిటీల హక్కుల కోసం ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ విభాగాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాగృతి తరపున ఎస్సీ, ఎస్టీ విభాగాన్ని ఏర్పాటు చేసి ఆ వర్గాల కోసం ఉద్యమిస్తామన్నారు. అయితే, తాము పోరాటాలు చేస్తుంటే కొంతమంది ఓర్వడం లేదన్నారు. తెలంగాణ కోసం బీజేపీ నాయకులు మాట్లాడకపోవడం దారుణమని, 8మంది ఎంపీలను గెలిపించినా కేంద్రం నుంచి రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడకపోతే తెలంగాణ జాగృతి పవర్ చూపిస్తామన్నారు. కాగా, తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా పొన్నమనేని బాలాజీరావును నియమిస్తున్నట్లు ఆ కార్యాలయం తెలిపింది.

బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లోకి.. వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఇదే చెప్పారు: సంజయ్



కరీంనగర్, మే 31(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): గతంలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలోని చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లోకి వచ్చారని.. అలా జరిగిన ప్రతిసారీ కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమై కమలంతో పొత్తు పెట్టుకుంటామని చెప్పి వారిని కాషాయ గూటికి రాకుండా చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్‌ఎస్ అంటేనే అవినీతి పార్టీ అని, కవితను అరెస్టు చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్‌ఎస్ ప్రయత్నించిందని చెప్పారు. కుటుంబ పార్టీని తాము దగ్గరకు రానివ్వలేదని తెలిపారు. శనివారం కరీంనగర్‌లో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. ఈటల రాజేందర్, హరీశ్‌రావు భేటీ విషయం తెలియదని, ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అని తెలిపారు. కవిత విషయంలోనూ అదే డ్రామా నడుస్తోందని చెప్పారు కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ దర్శకత్వంలో కవిత పాత్రధారిగా చార్‌పత్తా సినిమా నడుస్తోందన్నారు. కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు మేలు జరుగుతుందా..? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై చర్చ జరగకుండా చిట్‌చాట్‌ల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర జరుగుతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే అని సంజయ్ అన్నారు. సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా, పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టు, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌస్, ఫార్ములా-ఈ రేసు కేసుల విషయంలో అరెస్టులు ఉంటాయని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని, వాళ్లెన్ని కుట్రలు చేసినా అది జరగదని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని సంజయ్ అన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్


పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతున్న జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసలైన వారిని కాపాడే బాధ్యతను తల్లిదండ్రులు, గురువులు, సమాజం తీసుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గర్రెపల్లి పంచాయతీ ఆవరణలో న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. జడ్జి మాట్లాడుతు ధూమపానం, పొగాకు ఉత్పత్తులను సేవిండం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రమాదాలు నష్టాల గురించి వివరించారు. అనంతరం పొగాకు, డ్రగ్స్ కల్తీ కల్లుపై అప్రమత్తంగా ఉండేలనే నినాదాలతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తామంటూ పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి, ప్రధానకార్యదర్శి భూమయ్య, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ మెంబర్స్ మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు ఆవుల శివకృష్ణ, గుడ్ల వెంకటేశ్, రుద్రారపు నర్సయ్య, పడాల అంజయ్య, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఎస్ఐ, నాయకులు పాల్గొన్నారు.

కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- గోశాలను తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన అధికారులు


కోడెను పరిశీలిస్తున్న కలెక్టర్

వేములవాడ కల్చరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గోశాలలోని రాజన్నకోడెలపై శనివారం 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన 'కోడె గోస చూడు.. రాజన్నా..' అనే కథనానికి అధికారులు స్పందించారు. గోశాలలోని కోడెలను శనివారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో ఎనిమిది కోడెలు చనిపోయాయని తెలిపారు. పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

సామర్థ్యానికి మించి కోడెలు ఉండడంతోనే సమస్య - దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు

వేములవాడ రాజన్న ఆలయ తిప్పాపూర్ గోశాలను దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. అనారోగ్యంతో వున్న కోడెల శాంపిల్‌ను సేకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గోశాలలో సామర్థ్యానికి మించి కోడెలు ఉండడంతో సమస్యలు వస్తున్నాయన్నారు. అనారోగ్యంతో వున్న కోడెలను వేరుగా ఉంచాలన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని తెలిపారు. మరో మూడు షెడ్లను నిర్మిస్తున్నామన్నారు. ఆయనవెంట దేవాదాయ జాయింట్ కమిషనర్ కృష్ణప్రసాద్, వెటర్నరీ వైద్యులు విజయభాస్కర్‌రెడ్డి, ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ ఉన్నారు.

మరో ఐదు కోడెల మృతి

రాజరాజేశ్వరస్వామి గోశాలలో శుక్రవారం అర్ధరాత్రి మరో 5 కోడెలు మృతి చెందినట్లు తెలుస్తోంది. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు గోశాల తనిఖీ వస్తున్నట్లు తెలుసుకున్న గోశాలసిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా కళేబరాలను తరలించి ఖననం చేసినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారులను సంప్రదించగా శనివారం కోడెలు మృతి చెందలేదని తెలిపారు.

నేడు చిన్న కోడెల పంపిణీ - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజరాజేశ్వర స్వామి వారి తిప్పాపూర్ గోశాలలోని 300 చిన్న కోడెలను ఆదివారం పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పుస్తకాలు ఉన్న రైతులకు జియో ట్యాగింగ్ ఉన్న చిన్న కోడెలను పంపిణీ చేస్తామని, రైతులు వాటి సంరక్షణను సక్రమంగా చూసుకోవాలని సూచించారు.

నరసింహుని సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, మే 31 (ఆంధ్రజ్యోతి): ధర్మపురిక్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. అనుబంధఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నరసింహుడి ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించి పూజలు చేశారు. స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


స్వామి వారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

యువకుడు అదృశ్యం.. కేసు నమోదు


లక్ష్మణ్ (ఫైల్)

మానకొండూర్, మే 31 (ఆంధ్రజ్యోతి) : మానకొండూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన రామగిరి లక్ష్మణ్ (21) అనే యువకుడు కనిపించకుండా పోయాడని శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయింది. సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. అన్నారం గ్రామానికి చెందిన రామగిరి లావణ్య-అంజయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు. రెండవ కుమారుడు లక్ష్మణ్ పదవతరగతి వరకు చదువుకున్నాడు. ఈనెల 27న రాత్రి 8.30గంటల ప్రాంతంలో ఇంటినుంచి బయటికి వెళ్లిన అతడు తిరిగిరాలేదు. అతనికోసం చుట్టుప్రక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా జాడ తెలియలేదు. అతడి తండ్రి ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నంబాల కేశవరావు మృతిపై విచారణకు ఆదేశించాలి

- చర్చలకు కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి
- పాకిస్తాన్ నమ్మదగిన దేశం కాదు
- నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే
- సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

సుల్తానాబాద్, మే 31 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో అనేక విషయాలు వెలుగు చూస్తున్నాయని, ఎన్‌కౌంటర్ కాదని అతడిని పట్టుకుని కాల్చి చంపారనే చర్చ కొనసాగుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు, మాజీఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో శనివారం సీపీఐ మండల మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేశవరావు మృతి విషయంలో జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలని డిమాండ్‌చేశారు. మావోయిస్టులను హతమారుస్తున్న ప్రభుత్వం వారి సిద్ధాంతాలను ఏమీ చేయలేరని, అవి సజీవంగా ఉంటాయని అన్నారు. హతమార్చడం సమస్యకు పరిష్కారం కాదని కేంద్రం పెద్దన్నపాత్ర పోషించి మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించాలన్నారు. మీరు అనుకున్న సన్మార్గం వైపు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలే తప్ప ఎన్‌కౌంటర్లు సరికాదన్నారు. ఉగ్రవాద దేశమైన పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతున్న కేంద్ర పెద్దలు మన దేశపు బిడ్డలతో మాట్లాడలేరా అని ప్రశ్నించారు. భారత్-పాకిస్థాన్ యుద్ధం ఆగినా ఉగ్రవాదం కొనసాగుతుందని, పాక్ నమ్మదగిన దేశం కాదని, మనదేశంలోని సైనిక వ్యవస్థలు, కేంద్రం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు లేక అభివృద్ధికి నిధులు లేక కుంటుపడ్డాయన్నారు. స్థానిక సంస్థలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా దేశ వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు కొత్తకమిటీలు పూర్తిచేసి సెప్టెంబర్ 21నుంచి 26వరకు పంజాబ్‌లోని చండీ గఢ్‌లో జాతీయ సభలు జరుపుతామన్నారు. ఆగస్టులో మేడ్చల్‌లో రాష్ట్ర సభలు, జూన్28నపెద్దపల్లిజిల్లా మహసభలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కలవేనశంకర్, సీపీఐజిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రటరీ కడారి సునిల్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

కొండగట్టులో భక్తుల సందడి

మల్యాల, మే 31 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగావచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేకపూజలు, సత్యనారాయణ వ్రతాలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.


ఆలయ ఆవరణలో భక్తులు

- ఎస్పీకి ఆలయ అధికారుల సన్మానం

ఇటీవల జరిగిన పెద్దహనుమాన్ జయంతి సందర్భంగా పోలీస్‌శాఖ తరుపున అన్నిశాఖల అధికారులను సమన్వయంచేస్తూ ఉత్సవాలు విజయవంతానికి కృషిచేశారంటూ ఎస్పీ అశోక్‌కుమార్‌ను ఈవో శ్రీకాంత్‌రావు ఇతర అధికారులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీని సత్కరించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈవో వెంట పర్యవేక్షకులు సునీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

యువతకు ఆర్థిక వికాసం

(5వ పేజీ తరువాయి)

వచ్చాయి. దరఖాస్తులను మండల కేంద్రాలు, మున్సి పల్ కార్యాలయాల్లో పరిశీలించారు. జిల్లాలో 7,680 యూనిట్లకు రుణాల పంపిణీ లక్ష్యం కాగా 7121 మంది అర్హులను ఎంపిక చేశా రు. రూ.50 వేల వరకు 2464 యూనిట్లకు 2148 మంది అర్హులుగా గుర్తించారు. రూ 50 వేల నుంచి లక్ష వరకు 1876 యూనిట్లకు 1771 మంది అర్హులు, రూ లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 1642 యూనిట్లకు 1587 మంది అర్హులుగా రూ. 2 నుంచి రూ. 3 లక్షల వరకు 372 యూనిట్లుకు 372 మంది అర్హులు, రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు 941 యూనిట్లకు 924 మంది అర్హులు, రూ. 3 లక్ష లనుంచి రూ. 4 లక్షల వరకు 308 యూనిట్లకు గాను 308 మంది అర్హులు 43 బోర్‌వెల్ యూనిట్లకు 8 మంది అర్హులు. ఎనర్జీ ఓఆర్‌సీ 32 యూ నిట్లకు ఇద్దరు అర్హు లు, సోలార్ ప్యానెల్ ఫర్ బోర్‌వెల్‌కు 2 యూనిట్లకు ఒకరిని గుర్తించారు.

జనాభా ప్రాతిపదిక యూనిట్‌ల కేటాయింపు

ప్రభుత్వం జనాభా ప్రతిపాదికన కులాల వారీగా రాజీవ్ యువ వికాసానికి యూనిట్‌లను ప్రభుత్వం కేటాయించింది. ఈ యూనిట్‌లు ఎవరికి అందు తాయనే ఆసక్తి నెలకొంది. పథకంలో రూ. 50 వేలు, రూ లక్ష, రూ 2 లక్షల నుంచి రూ 4 లక్షల రుణాలు అం దిస్తుండగా రూ. 50 వేల వరకు వంద శాతం సబ్సిడీ రాయితీ, రూ 50 నుంచి రూ లక్ష వరకు 90 శాతం సబ్సిడీ రాయితీ కాగా పది శాతం లబ్ధిదా రుడు చెల్లించాల్సి ఉంటుంది. రూ. లక్ష నుంచి రూ 2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 20 శాతం రుణం, రూ. 2 నుంచి 4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీ 30 శాతం రుణంగా అందించ నున్నారు. ప్రభుత్వం అందించే యూనిట్లలో పౌల్ట్రీ, బ్యాగుల తయారీ, కొబ్బరి బొండాల దుకాణాలు, బ్యాంగిల్ స్టోర్, డెయిరీ ఫాం, ఎలక్ట్రికల్, మినీ సూపర్ బజార్, స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్, గొర్రెలు, సెలూన్, బ్యూటీ పార్లర్, హార్డ్‌వేర్, మెడికల్ దుకాణాలు ఇల పలు యూనిట్లను నిర్ణయించారు.

మెడికల్ కళాశాల ఏడీకి సన్మానం



అబ్దుల్ ఖాదర్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా మెడికల్ కళాశాలలో బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ ఖాదర్‌ను శనివారం తెలంగాణ వైద్య ప్రజా ఆరోగ్య ఉద్యోగులు హెచ్ - 1 సంఘం సభ్యులు సన్మానించారు. బాధ్యతలను స్వీకరంచిన అబ్దుల్ ఖాదర్‌ను సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ ఎండీ షమీమ్, సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రెటరీ ఆఫ్తాబ్ అహ్మద్‌ఖాన్, ఉమ్మడి జిల్లా వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్ టీ రవీందర్, బ్లడ్ బ్యాంక్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రఫీ, జిల్లా నాయకులు ఎండీ అజీజ్, బీ జనార్దన్, అంజ య్య, రషీద్, రవి, రాహుల్, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

కొలనూర్ మాజీ సర్పంచ్ మృతి



బాలకిషన్ రావు

కోనరావుపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) : కోనరావు పేట మండలం కొలనూర్ గ్రామ మాజీ సర్పంచ్ సంకినేని బాలకిషన్ రావు శనివారం మృతి చెందారు. వయస్సు సుమారు 90 సంవత్సరాలు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉండగా అక్కడే మరణించారు. కొలనూర్‌కు నాలుగు సార్లు సర్పంచ్‌గా సేవలందిం చారు. చెన్నమనేని రాజేశ్వర్‌రావు, నిమ్మపెల్లి భాస్కర్ రావు, జువ్వాడి రత్నాకర్ రావులకు సమకాలికులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. పూర్వ సిరిసిల్ల నియోజకవర్గంలో క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా పాల్గొని నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సేవలు అందించారు.

వంతెన పనులు ప్రారంభం



వంతెను పనులు ప్రారంభిస్తున్న బండి సంజయ్ తదితరులు

బోయినపల్లి, మే 31 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి నుంచి జగ్గారావుపల్లి వెళ్లే దారిలో హైలెవెల్ వంతెన నిర్మాణానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శనివారం పనులు ప్రారంభించారు. పిఎంజిఎస్‌వై పథకంలో భాగంగా ఇప్పటికే రహదారి నిర్మించగా ఉపకాలవ సమీపంలో వంతెన లేకపోవడంతో వాహనదారులకు రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఈ మేరకు పిఎంజిఎస్‌వై పథకంలో రూ 3.5 కోట్లు మంజూరు కావడంతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, పీఆర్‌డిఈ విష్ణువర్ధన్, ఎంపీడీవో జయశీల, ఏఈ సాయి తేజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి బ్లాక్ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి మహేశ్వర్‌రెడ్డి నాయకులు ఏనుగుల కనకయ్య, స్థంబ లక్ష్మీరాజం, అల్లాడి రమే ష్ బిజెపి మండల అధ్యక్షుడు పరశురాం, గుడి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

రుద్రంగి మే 31 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువుకున్న నాటి మధుర స్మృతులను మిత్రులు, ఉపాధ్యాయులతో పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజన్న సేవలో 50 వేల మంది భక్తులు

వేములవాడ కల్చరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరా జేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శనివారం సైతం రాజ న్న ఆలయానికి భక్తులు 50 వేల మంది వరకు వచ్చినట్లు ఆలయాధికారులు వెల్లడించారు. ఉదయాన్నే భక్తులు ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకుని శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి వారలను దర్శించుకున్నారు.

రాజన్న ఆలయ ఉద్యోగుల పదవీ విరమణ..

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉద్యోగులు శనివారం పదవి విరమణ పొందినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న ఆలయ సూపరిండెంట్‌గా విధు లు నిర్వర్తించిన వరి నర్సయ్య, సుప్రభాత గాయకులు మధు శ్రీనివాస్ శాస్త్రీ, ఎలక్ట్రికల్ హెల్పర్ గుండ అంజయ్యలు పదవీ విరమణ చేశారు. ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు.

ఉత్సాహంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు



వాలీబాల్ శిక్షణలో విద్యార్థులు



వ్యాయామం చేస్తున్న విద్యార్థులు

సిరిసిల్ల టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఉత్సాహంగా నడుస్తున్నాయి. జిల్లా పరిధిలో ఇల్లంతకుంట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, కొదురుపాక, బోయినపల్లి, రుద్రంగి మండలాలలో వాలీబాల్ శిక్షణ శిబిరాలు నడుస్తున్నాయి. వేసవి కాలంలో నెలరోజుల పాటు వివిధ క్రీడలలో వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడారులతో ప్రతి రోజు ఉదయం సాయంత్రం శిక్షణ ఇస్తున్నారు. కొత్తపల్లిలో హ్యాండ్‌బాల్, పెద్దలింగాపూర్‌లో కరాటే, తంగళ్లపల్లిలో అథ్లెటిక్స్, కోనరావుపేటలో కబడ్డీ, వేములవాడ రూరల్‌లో కరాటే, సిరిసిల్ల పట్టణంలో షటిల్, అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. నిధుల కొరతతో శిక్షణ తరగతులకు పూర్తి స్థాయి లో సౌకర్యాలు కల్పించకున్నా స్థానిక నాయకులు ముందుకు వచ్చి సహాయ సహకారాలను అందిస్తున్నారు. జిల్లా పరిధిలో కొన్ని మండలాలో మాత్రమే వేసవి శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. వేములవాడ టౌన్, వీర్నపల్లి, చందుర్తి మండలాలలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించలేకపోయారు. జూన్ 6న వేసవి క్రీడల శిక్షణ శిబిరాలు ముగియనున్నాయి.

ఆసక్తి చూపని వ్యాయామ ఉపాధ్యాయులు

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవిలో నెలరోజుల పాటు వివిధ క్రీడలలో శిక్షణ ఇవ్వడానికి వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడారులు ఆసక్తి చూపలేదు. వేసవి శిక్షణకు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాసు పత్రికా ప్రకటన చేసినా పెద్దగా ఆసక్తి చూపలేదు. గత సంవత్సరం వేసవి క్రీడలలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులకు, సీనియ ర్ క్రీడాకారులకు గౌరవ పారితోషకం రాకపోవడం వల్లే ఈ సంవత్సరం ఎవరు కూడా ముందుకు రాలేదన్న ప్రచారం జరుగుతోంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వేసవి శిక్షణలో అన్ని క్రీడలు నిర్వహించలేక పోయారన్న ఆరోపణలు ఉన్నాయి. క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామంటున్న నాయకులు, అధికా రుల మాటలు నీటి మూటలుగా మారుతున్నాయని క్రీడాకారులు వాపోతున్నారు.

జూన్ 6తో శిక్షణ తరగతుల ముగింపు

- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాసు



జూన్ 6తో జిల్లా వ్యాప్తంగా వేసవి క్రీడల శిక్షణ శిబిరాల ముగింపు ఉంటుంది. జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లా వ్యాప్తంగా పది మండలాల్లో వేసవి క్రీడల శిక్షణ శిబిరాలు కొనసాగుతున్నాయి. శిక్షకుల కొరతతో కొన్ని ప్రాంతాలలో శిక్షణ శిబిరా లు పూర్తి స్థాయిలో నిర్వహించలేకపోయాం. శిక్షణ శిబిరాలలో బాలబాలికలకు సౌకర్యాలు కల్పించాం.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి, మే31, (ఆంధ్రజ్యోతి): వీర్నప ల్లి మండలం మద్దిమల్ల గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు శనివారం భూమిపూజ చేశారు. కార్యక్ర మంలో హౌసింగ్ ఏఈ చైతన్య, కార్యదర్శి శంకర్, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

ముస్తాబాద్ : మండలంలోని మొర్రాయి పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యు లు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్లబొప్పాపూర్, అక్కపల్లి, బుగ్గరాజేశ్వరతండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ నా యకులు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధి దారులు ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగ తిన పూర్తి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇంటిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, లక్ష్మా రెడ్డి, రాంరెడ్డి, బాబు, బుచ్చాగౌడ్, శ్రీపాల్ రెడ్డి, భూమిరెడ్డి, దేవేందర్, శ్రీనివాస్, గణ పతి, లచ్చిరెడ్డి, బాబు, మోహన్, సాహెబ్, దత్తాద్రిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఏవో అబ్జల్ బేగం

కోనరావుపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం అన్నారు. కోనరావుపేట, నిజామాబాద్, ధర్మారం గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి మాట్లా డారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఫర్టిలైజర్ షాపులను నిర్వహించాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన తర్వా త రశీదులను భద్రపరచుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఆమో దం పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సందీప్ ఉన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫౌండేషన్ కోర్సులు



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం



పాల్గొన్న రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు

సిరిసిల్ల కలెక్టరేట్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఇక నుంచి ఐఐటీ, నీట్ ఆన్‌లైన్ కోర్సులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమలు చేయనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం తెలిపారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరే ట్‌లోని సమావేశ మందిరంలో శనివారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'బాలి కల చదువులు, ఆడపిల్లలను రక్షిద్దాం, ఎదగనిద్దాం' అనే నినాదంతో శిక్షణ తరగ తులను నిర్వహించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ ఫౌండేషన్ కోర్సులు, ఐఐటీ, జేఈఈ, మెయిన్స్ కోర్సులు అలాగే వైద్య విద్య ప్రవేశం కోసం నిర్వహించే నీట్ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఏర్పాట్లు చేయించారని జిల్లా సంక్షేమ అధికా రి తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లలకు జాతీయ స్థాయిలో పరీక్షలకు సన్నద్ధం కావడానికి నాణ్యమైన శిక్షణను అందించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రతి పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్‌లు, ప్రత్యే క అధికారులు, పిల్లల నమోదును పెంచాలని సూచించారు. విద్యార్థులందరికీ మొదటి దశలోనే ఐఐటీ, నీట్ లాంటి జాతీయ స్థాయి పరీక్షలకు సన్నద్ధులు కావడం గురించి మెళ కువలు నేర్పించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల అధికారులతో పాటు పాఠశాలల ప్రిన్సి పాల్‌లు, శిక్షణ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా అహల్యాబాయి హోల్కర్ జయంతి



సిరిసిల్లలో బీజేపీ అధ్వర్యంలో అహల్యాబాయి జయంతి వేడుకలు



ఇల్లంతకుంటలో నివాళులర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, మే 31 (అంధ్రజ్యోతి) : భారత దేశంలో మహిళల అభ్యున్నతి కోసం రాణి అహల్యా బాయి హోల్కర్ ఎంతో కృషి చేశారని బీజేపీ రాష్ట్ర నాయకులు అల్లపూర్ శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం బీజేపీ అహల్యాబాయ్ హోల్కర్ జయంతి కమిటీ కన్వీనర్ మల్లారపు సంతోష్‌రెడ్డి, కో-కన్వీనర్ పల్లం అన్నపూర్ణల అధ్వర్యంలో అహల్యాబాయ్ హోల్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిం చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు జయంతి శోభయాత్రను చేప ట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి, సంప్రదాయలను, మహిళల అభ్యున్నతితో పాటు దేవాలయాలను పునర్నిణాలల్లో అహల్యా బాయి ఎంతో కృషి చేశారన్నారు.

కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మ్యాన రాంప్రసాద్, బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వేముల వైశాలి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, ఉపాధ్యక్షు రాలు పండుగ మాధవి, మండలాల అధ్యక్షులు క్రాంతి, రామచంద్రారెడ్డి, బాలాజీ, రమేష్, లక్‌పతి, పరమేష్, బూర విష్ణు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: రాణి అహల్యాబాయి హోల్కర్ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో శనివారం అహల్యాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసంద ర్భంగా మండలశాఖ అధ్యక్షుడు భూమల్ల అనీల్‌కు మార్ మాట్లాడుతూ దేశం అంతటా రాణి అహ ల్యాబాయి తన రాజ్యాన్ని రక్షించుకోవడానికి చేసిన పోరాటాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కార్య క్రమంలో నాయకులు బత్తిని సాయగౌడ్, మ్యాకల మల్లేశం, కొలనూరి ముత్తవ్వ, మామిడి హరీష్, పిల్లి గోపాల్, పినకాసి అనీల్, లంకోజు చంద్రం ఉన్నారు.

భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు



కోనరావుపేటలో మాట్లాడుతున్న తహసీల్దార్ వరలక్ష్మి

కోనరావుపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవె న్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీ ల్దార్ వరలక్ష్మి అన్నారు. కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జూన్ 3 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను చేపట్టినట్లు తెలిపారు. ఉదయం 10-30 నుంచి 4 గంటల వరకు ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రుద్రంగి, మే 31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రుద్రంగి మండల శాఖ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్, బీజేపీ మండల అధ్యక్షుడు కర్రవత్తుల వేణు గోపాల్ మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.ప్రధాని మోదీ రైతుల పక్షపాతి అని మరోసారి ఋజువు చేసారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పడాల గణేష్,తాళ్లపల్లి బాల కిషన్‌రావు, గండి శ్రీనివాస్, అల్లూరి రవీందర్ , బోయ నర్సారెడ్డి, మీసాల రవీందర్,బోయిని రాజు, మొగుళ్ల శ్రీహరి, అక్కినపల్లి నరసింగరావు, గసికంటి వెంకటేష్ నేవూరి కిషన్, బానని దయానందం తదితరులు పాల్గొన్నారు

కనగర్తిలో ఆర్‌ఎంపీ క్లినిక్ సీజ్

కోనరావుపేట, మే 31 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండ లం కనగర్తి గ్రామంలోని ఆర్‌ఎంపీ లక్ష్మీనారాయణ క్లినిక్‌ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు మండల వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు. కనగర్తి గ్రామం లో రేణుక అనే మహిళ మృతికి ఆర్‌ఎంపీ డాక్టర్ లక్ష్మీనారా యణ కారణమని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మండల వైద్యాధికారి తెలిపారు.

పొగాకు నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

● న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి లక్ష్మణాచారి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి జిల్లా కార్యదర్శి లక్ష్మణాచారి

సిరిసిల్ల క్రైం, మే 31(ఆంధ్రజ్యోతి): పొగా కు నివారణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సిరిసిల్ల సీనియర్ సివిల్‌జడ్జి , న్యాయసేవాధికార సంస్థ ఇంచార్జి జిల్లా కార్యదర్శి లక్ష్మణాచారి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా సిరిసిల్ల కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగంతో అనేక వ్యాధులు సంక్రమి స్తాయన్నారు. పొగాకు వినియోగం అతిపెద్ద సమస్యగా మారిందన్నారు. పొగాకు ద్వారా తయారయ్యే బీడీలు, సిగరేట్‌లు, గుట్కాలు, తదితర వాటికి ప్రజలు దూరంగా ఉండా లన్నారు. దూమపానం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతిని క్యాన్సర్ బారినపడే ప్రమాదం ఉందన్నారు. శ్వాసకోశవ్యాదులతో పాటు రక్తపోటు పెరిగి గుండెసంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. యువ తకు దూమపానం వ్యసనంగా మారిం దన్నారు. సిగరెట్లు తాగి యువత జీవితాలను నాశనం చేసుకుంటుందన్నారు. పొగాకు వినియోగం మానేసేందుకు అందరూ కలిసి కట్టుగా కృషిచేయాలన్నారు. బీడీకార్మికులు ఎక్కువగా ఉన్న సిరిసిల్ల ప్రాంతంలో జాగ్రత్త లు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీడీలు తయారుచేసేటపుడు పొగాకు ద్వారా వచ్చే వాసన బారిన పడుకుండా చూసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస రావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు బాస్కర్, లీగల్ ఎయిడ్ చీఫ్ పర్శరాములు, డిప్యూటీ చీఫ్ మల్లేశ్‌యాదవ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు



రవీందర్ దంపతులను సన్మానిస్తున్న వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేనేజర్ సంపత్ రెడ్డి

వేములవాడ, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ జీవితంలో అంకితభావంతో చేసిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని వేముల వాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ అన్నారు. వేములవాడ పురపాలక సంఘం కార్యాలయం జూనియర్ అసిస్టెం ట్ రవీందర్ పదవీ విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజలతో కలిసి పనిచేసే అవకాశం పురపాలక సంఘం ఉద్యోగులకు మాత్రమే ఉంటుం దని అన్నారు. సుదీర్ఘకాలం విభాగంలో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా రవీందర్ దంపతు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సంపత్‌రెడ్డి, ఇన్‌చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.